RNI-TELTEL/2017/72695

11 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :218

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# పాకిస్తాన్ వెళ్లి ఉగ్రవాదులను హతం చేసింది మేమే



రజాకార్ పాలన అంతమొందించింది మేమే...

ఓవైసీ చేతిలోనే కెసిఆర్ కారు స్టీరింగ్

"చంద్రశేఖర్ రావూ జీ" అంటూ సీఎం కేసీఆర్ పై అమిత్ షా విమర్శనాస్త్రాలు

వివరాలు 2లో..

డిసెంబర్ 3న తెలంగాణలో అధికారంలోకి బీజేపీ: అమిత్ షా కీలక వ్యాఖ్యలు

తెలంగాణలో రాజుకుంటున్న ఎన్నికల వేడి

నేడు ఆదిలాబాద్ లో బీజేపీ జనగర్జన సభ

హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా

కేసీఆర్ పదేళ్లుగా తన కుటుంబం గురించే ఆలోచిస్తున్నారని విమర్శలు

తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు వచ్చే సమయం ఆసన్నమైందని వెల్లడి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారతదేశంపై దండయాత్ర చేసిన ముష్కరులను పాకిస్తాన్ అంచులకు వెళ్లి హతం చేసిన చరిత్ర తమ ప్రభుత్వాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈరోజు దేశం ఇంత శాంతిగా ఉందంటే దానికి నరేంద్ర మోడీ పాలన మాత్రమేనని చెప్పారు. రజాకార్ పాలనను అంత మొందించింది కూడా తామేనని వ్యాఖ్యానించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ మజ్లిస్ సేవలో తరిస్తున్నారని ఆరోపించారు. ఓవైసీ, కేసీఆర్‌ను తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు రాష్ట్రంలో కేసీఆర్ పాలన సాగిస్తుంటే ఓవైసీ కేసీఆర్ కారు స్టీరింగ్‌ను తన వద్ద ఉంచుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఈ ఇద్దరిని పారదొలితేనే పీడ విరగడవుతుందని కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆదివాసులకు సీఎం కేసీఆర్ ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. దేశంలో ఆదివాసుల సంక్షేమం కోసం నరేంద్ర మోడీ లక్ష కోట్లు ఖర్చు చేశారని తెలిపారు.



## అందుకే పెళ్లి గురించి ఆలోచించలేదు, ముఖానికి సబ్బు కూడా వాడను

### రాహుల్ గాంధీ ఆసక్తికర ముచ్చట్లు

రాజస్థాన్‌లో ఓ కాలేజీలో యువతుల ప్రశ్నలకు రాహుల్ గాంధీ సమాధానం

పెళ్లి, చర్మ సంరక్షణ గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన కాంగ్రెస్ నేత

మహిళలకు ఉద్యోగం కంటే డబ్బు గురించి తెలిసి ఉండాలని సూచన

వివరాలు 2లో..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పెళ్లి గురించి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇటీవల రాజస్థాన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా జైపూర్ మహారాణి కాలేజీ విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని ఆయన పెళ్లి, ఆహార అలవాట్ల గురించి

## అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది



పొత్తులపై చర్చలు కొనసాగుతున్నాయన్న రేవంత్ రెడ్డి

అభ్యర్థుల ఎంపిక విషయంలో మీడియా కాస్త సంయమనం పాటించాలని సూచన

పార్టీలో ఎమ్మెల్యే టిక్కెట్లతో పాటు అనేక పదవులు ఉన్నాయన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పొత్తులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... పొత్తులపై చర్చలు కొనసాగుతున్నాయన్నారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన వార్తలపై మీడియా కాస్త సంయమనం పాటించాలని కోరారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందన్నారు. తమ పార్టీకి ఓ విధానం ఉందని, అన్ని అంశాలను బేరీజు వేసుకున్నాక అభ్యర్థిని ఖరారు చేస్తామన్నారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే టిక్కెట్లకు సంబంధించి మాత్రమే నిర్ణయం తీసుకుంటున్నట్లు చెప్పారు. కానీ ఇంకా ఎంపీ, ఎమ్మెల్సీ, ఇతర పదవులు... అనేక అవకాశాలు తమ పార్టీ నేతలకు ఉన్నాయన్నారు. పార్టీ కోసం పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.

వివరాలు 2లో..

## ప్రధాని నరేంద్రమోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ ఫోన్

ఇజ్రాయెల్ ప్రధాని తనకు ఫోన్ చేసి, అక్కడి పరిస్థితులను వివరించారని మోదీ ట్వీట్

ఈ విపత్కర పరిస్థితుల్లో యావత్ భారత్ ఇజ్రాయెల్‌కు అండగా ఉంటుందన్న ప్రధాని

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ తీవ్రంగా ఖండిస్తుందన్న మోదీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ప్రధాని నరేంద్రమోదీకి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాద దాడులను తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెల్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బెంజమిన్ తనకు ఫోన్ చేసి మాట్లాడినట్లు మోదీ సోషల్ మీడియా అనుసంధాన ఎక్స్ వేదికగా తెలిపారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడి పరిస్థితులను నేతన్యాహూ తనకు ఫోన్ చేసి తెలియజేశారని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆ దేశానికి యావత్ భారత్ అండగా ఉంటుందని తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

## కేసీఆర్ నా గురువు.. ఆయన ఎలా ఉన్నారో చూపించు కేటీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ సీఎం కేసీఆర్ తనకు గురువని బీజేపీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ ను చూసే తాను భాష నేర్చుకున్నానన్నారు. సీఎం గతకొన్ని రోజులుగా కనిపించడం లేదని, ఆయనకు ఏమైందో చెప్పాలని మంత్రి కేటీఆర్ ను కోరారు. సీఎంను ఆయన కొడుకు ఏం చేస్తుండో అని తమకు భయంగా ఉందన్నారు. సీఎంకు రక్షణ కల్పించాలని, ఆయన నిండు

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో 1,587 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హైదరా బాద్ జిల్లాలో 1587 పోలింగ్ స్టేషన్లను క్రిటికల్ పోలింగ్ స్టేష న్లుగా గుర్తించినట్లు నగర పోలీస్ కమిషనర్ (సీపీ) సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు

వివరాలు 2లో..

# పాకిస్తాన్ వెళ్లి ఉగ్రవాదులను హతం చేసింది మేమే

- మొదటి పేజి తరువాయి

తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ రాకుండా అడ్డుకున్నది కేసీఆర్ అని ధ్వజమెత్తారు. 2014 నుంచి గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనతో ఉన్నారని చెప్పారు. గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా ఎన్నుకొని ఆదివాసుల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నామని కేంద్రహోంమంత్రి అమిత్ షా తెలిపారు.డిసెంబర్ 3న తెలంగాణలో అధికారంలోకి బీజేపీ: అమిత్ షా కీలక వ్యాఖ్యలు దిశ, డైనమిక్ బ్యూరో: డిసెంబర్ 3వ తేదీన తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతున్నదని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. ఆదిలాబాద్‌లో జరిగిన బీజేపీ జన గర్జన సభలో మాట్లాడిన అమిత్ షా తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన సమయం ఆసన్నం అయిందని.. ఇక్కడ బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పిడికిలి బిగించాలని పిలుపునిచ్చారు. గిరిజన యూనివర్సిటీకి పదేళ్లుగా కేసీఆర్ భూమి ఇవ్వలేదని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు పసుపు బోర్డు, ట్రైబల్ యూనివర్సిటీ, కృష్ణా జలాల పంపకాల కోసం ట్రైబ్యునల్ ఏర్పాటు చేస్తున్నారని మహిళలకు రిజర్వేషన్ కల్పించారని అన్నారు. ఈ పదేళ్లలో కేసీఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు. ఈ నేల మీద పుట్టిన కొమురం భీం స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారు. రజాకార్లపై ఈ ఇక్కడి ప్రజలు పోరాటం చేశారు. ఈ వీర భూమికి నేను నమస్కరిస్తున్నానన్నారు.

**బీఆర్ఎస్ గెలిస్తే కేటీఆర్ సీఎం అవుతాడు : బీజేపీ వస్తే ఆదివాసీ బిడ్డలకు కొలువులు : అమిత్ షా**

తెలంగాణకు డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సి ఉందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. ఆదిలాబాద్‌లో మంగళవారం నిర్వహించిన బీజేపీ జనగర్జన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 03న బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. పవిత్ర భూమి ఆదిలాబాద్‌కు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో ట్రైబల్ వర్సిటీకి బీఆర్ఎస్ సర్కార్ సహకరించలేదని అమిత్ షా తెలిపారు. గిరిజన వర్సిటీకి కేసీఆర్ సర్కారు జాగా చూపించలేదని.. అందుకే ఆలస్యమైందని చెప్పారు. పసుపుబోర్డు, కృష్ణ ట్రిబ్యునల్ మోదీ ఘనతేనని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులకు, ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నంబర్ వన్ గా ఉందని ఇది దురదృష్టకరమని చెప్పారు. ఆదివాసులను కేసీఆర్ పట్టించుకోలేదన్న అమిత్ షా.. మోదీ ప్రభుత్వం రూ. 9 కోట్లు కేటాయించిందని చెప్పారు. ఎన్నికల హామీలను కేసీఆర్ విస్మరించాడని అమిత్ షా ఆరోపించారు. కేవలం కేటీఆర్ ను ఎలా సీఎంను చేయాలనే కేసీఆర్ పదేళ్లుగా ఆలోచిస్తున్నారని

# హైదరాబాద్‌లో 1,587 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

- మొదటి పేజి తరువాయి

హైదరా బాద్ పోలీసులు 32 కంపెనీల కేంద్ర బలగాల సహాయాన్ని కోరామన్నారు.ఎన్నికల సందర్భంగా నగరంలో నిఘా కోసం ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేయనున్నట్లు సీపీ చెప్పారు. అదనంగా, వాణిజ్య పన్ను, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( , రోడ్డు రవాణా అథారిటీ ఎక్సైజ్, నార్కోటిక్స్ అధికారులు రౌండ్-ది క్లాక్ పర్యవేక్షణను నిర్వహిస్తామన్నారు.మద్యం షాపుల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని ఆనంద్ వెల్లడించారు. పెద్ద మొత్తంలో డబ్బును తరలించడం వలన సంబంధిత పత్రాలను అందించడం, డబ్బు దేనికి ఉపయోగించబడుతోందనే వివరాలను చూపించడం అవసరమని.. పరిమితికి మించి డబ్బు బదిలీ చేయబడిన ఖాతాలను పరిశీలిస్తామని కమిషనర్ వివరించారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు బృందాలతో 90 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పనిచేస్తున్నాయని కమిషనర్ తెలిపారు. ప్రతి స్క్వాడ్‌లో ఒక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, ఒక సీనియర్ పోలీసు అధికారి, ముగ్గురు సాయుధ పోలీసు అధికారులు మరియు ఒక వీడియోగ్రాఫర్ ఉంటారన్నారు. “మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలు, ఎన్నికల ఖర్చులు, బెదిరింపు ఫిర్యాదులు, సంఘ వ్యతిరేకుల తరలింపు, మద్యం, ఆయుధాలు, పెద్ద మొత్తంలో నగదు వంటి అన్ని ఫిర్యాదులను వారు పరిశీలిస్తారు” అని కమిషనర్ తెలిపారు.అదనంగా, 15 వీడియో సర్వైలెన్స్ బృందాలు, 15 వీడియో వీక్షణ బృందాలు అన్ని విభాగాలలో పనిచేయడం ప్రారంభించాయని సీపీ ఆనంద్ పేర్కొన్నారు. ప్రభుత్వ వాహనాలు, ప్రభుత్వ అతిథి గృహాలు, ప్రభుత్వ యంత్రాంగాల దుర్వినియోగాన్ని నిరోధించడానికి.. అనుసరిస్తున్నట్లు నిర్ధారించడానికి వారు అన్ని ప్రధాన ర్యాలీలు, బహిరంగ సభలను రికార్డ్ చేస్తామన్నారు. ఎన్నికల ప్రచారం, రాజకీయ కార్యకలాపాలకు సంబంధించిన ప్రార్థనా స్థలాలను ఖచ్చితంగా నిషేధిస్తామని రోనాల్డ్ రోస్ తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 3986 పోలింగ్ స్టేషన్లు 1688 భవనాలు ఉన్నాయి. పోలింగ్ విధులకు 35 వేల మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని వివరించారు.

# బీఆర్ఎస్ అసంతృప్తులకు ప్రగతిభవన్ పిలుపు!



బీఆర్ఎస్ అసంతృప్తులను సీఎం కేసీఆర్ ప్రగతిభవన్ లోనే కట్టడి చేస్తున్నట్లు తెలుస్తోంది. టికెట్ రాని అసంతృప్తి నేతలకు ప్రగతి భవన్ లో పనులు అప్పగిస్తున్నట్లు సమాచారం. బొంతు రామ్మోహన్ కు మంత్రి కేటీఆర్ కార్యక్రమాలు చూసే బాధ్యత అప్పగించినట్లు తెలుస్తోంది. ఇటు ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డికి ప్రగతి భవన్ నుంచి పిలుపు వచ్చినట్లు సమాచారం. ఎమ్మెల్యే లు తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిని ప్రగతి భవన్ లోనే ఉండాలని సీఎం ఆదేశాలు ఆదేశాలు ఇచ్చినట్లు టాక్. ఉప్పల్ ఎమ్మెల్యే టికెట్ ఈ సారి స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి ఇవ్వకుండా బండారి లక్ష్మారెడ్డికి కేటాయించారు సీఎం కేసీఆర్. దీంతో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి వర్గం అసంతృప్తిగా ఉంది. ఎందుకు టికెట్ ఇవ్వలేదో చెప్పాలంటూ ఆయన అనుచరులు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు.

ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు స్టేషన్ ఘన్ పూర్ టికెట్ ఇవ్వకుండా కడియంశ్రీహరికి ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో అసంతృప్తితో ఉన్న రాజయ్య పార్టీ మారుతారనే ప్రచారం ఉంది. ఇప్పటికే రాజయ్యకు రైతు బంధు ఛైర్మన్ పదవి అప్పగించారు కేసీఆర్. అయితే బయట ఉంటే ఏ క్షణమైనా పార్టీ మారే అవకాశాలున్నందున ప్రగతి భవన్ కు రావాలని పిలుపు వచ్చింది. ఇక జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి ఈ సారి టికెట్ ఇవ్వలేదు. జనగామ టికెట్ ను అధిష్టానం పెండింగ్ లోపెట్టింది. పల్లా రాజేశ్వర్ రెడ్డికి జనగామ టికెట్ ఇస్తారని ప్రచారం ఉంది. అసంతృప్తితో ఉన్న ముత్తిరెడ్డికి ఆర్టీసీ ఛైర్మన్ పదవిని ఇచ్చారు కేసీఆర్ .అయినా ముత్తిరెడ్డి పార్టీ మారుతారనే ప్రచారం వస్తుండటంతో ప్రగతి భవన్ నుంచి పిలుపువచ్చింది.

# గులాబీ సెంటిమెంట్.. డిసెంబర్ కలిసొస్తుందని ప్రచారం




హైదరాబాద్: సీఎం కేసీఆర్ తన సెంటిమెంట్ ను ఎప్పటిలాగే ఇప్పుడూ పాటించనున్నారు. ఆయనకు ముఖ్యంగా అచ్చొచ్చిన సంఖ్య ఆరు. కేసీఆరే కాదు, ఫ్యామిలీ మెంబర్లతో పాటు పార్టీ నాయకులు కూడా ఆరు అంకెకు ప్రాధాన్యం ఇస్తున్నారు. తమ వాహనాలకు ఆరు సంఖ్య వచ్చే నంబర్ ను ఏరి కోరి రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఆరు ఇప్పుడు తెలంగాణలో లక్కీనంబర్ గా మారింది. తెలంగాణలోని జిల్లాల సంఖ్య కూడా 33 అంటే కలిపితే ఆరు వచ్చేలా ఏర్పాటు చేశారన్న ప్రచారం ఇప్పటికీ ఉంది. సెక్రటేరియట్ లోనూ సీఎం కేసీఆర్ ఎంచుకున్నది ఆరో అంతస్తు కావడం గమనార్హం. ఒక్కటేమిటి అంతా ఆరు మయమే. నిన్న కేంద్ర ఎన్నికల సంఘం ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించింది. దీనిని కూడా మంత్రి కేటీఆర్ ఆరుకు ముడిపెట్టేశారు. పోలింగ్ తేదీ నవంబర్ 30.. అలాగే కౌంటింగ్ తేదీ కూడా డిసెంబర్ 3వ తేదీ.. పోలింగ్ తేదీ, కౌంటింగ్ డేట్ రెండూ కలిపితే ఆరు అంకె వస్తుంది.. అది సీఎం కేసీఆర్ లక్కీ నంబర్.. ఈ ఎన్నికల్లో గెలిచేది తామేనని చెప్పారు. సీఎం కేసీఆర్ దక్షిణాదిలో హ్యాట్రిక్ కొట్టిన తొలిసీఎం గా చరిత్రను తిరగరాయబోతున్నారన్నారు.

**డిసెంబర్ కూడా అచ్చొస్తుందట**

డిసెంబర్ నెల గులాబీ పార్టీకి బాగా కలిసొస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. జలదృశ్యంలో 2001లో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి ప్రస్థానంలో కీలకమైన ప్రకటన వెలువడింది డిసెంబర్ నెలలోనే అంటున్నారు. 14 ఎఫ్ తొలగించాలని డిమాండ్ చేస్తూ సీఎం కేసీఆర్ నిరాహార దీక్షకు ఉపక్రమించడం, తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడటంతోనే 2009లో డిసెంబర్ 9న రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు తొలి ప్రకటన వెలువడిందంటున్నారు. ఆ తర్వాత 2018 అసెంబ్లీ ఎన్నికలు డిసెంబర్ 7న జరిగాయని, 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరగగా.. టీఆర్ఎస్ అఖండ విజయాన్ని సొంతం చేసుకుందని, ఈ సారి కౌంటింగ్ డిసెంబర్ లో జరగనున్నందున బాగా కలిసి వస్తుందని గులాబీ పార్టీ లీడర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**బీఫారాలు.. నామినేషన్**

కేసీఆర్ తన లక్కీ నంబర్ కలిసొచ్చేలా ఈ నెల 15న బీఆర్ఎస్ అభ్యర్థులకు బీఫారాలు పంపిణీ చేయనున్నారు .15 వ తేదీ అంటే రెండంకెలు కలిపితే ఆరొస్తుంది. అందుకే ఆ తేదీన బీఫారాలు పంపిణీ చేయాలని సీఎం నిర్ణయించుకున్నట్టు సమాచారం.

**కోనాయిపల్లి వెంకన్న గుడిలో పూజలు**

ఎన్నికలొచ్చిన ప్రతిసారీ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లిలోని వేంకటేశ్వరస్వామి పాదాల చెంత నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు చేయించడం కేసీఆర్ దశాబ్దాలుగా ఫాలో అవుతున్న సెంటిమెంట్.. ఇప్పుడూ దానినే ఫాలో అవబోతున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైతే గుడికి వచ్చి పూజలు చేస్తానని 1985లో కేసీఆర్ మొక్కిన మొక్కు నెరవేరడంతో సుదీర్ఘ కాలంగా అదే సెంటిమెంట్‌ను కొనసాగిస్తున్నారు. అప్పటి నుంచి ఏ కొత్త పని ప్రారంభించినా ఇక్కడ పూజలు చేయడం ఆనవాయితీగా మారింది. 1985 నుంచి 2004 వరకు జరిగిన ఎన్నికల్లో నామినేష్ పత్రాలకు ఆలయంలో పూజలు చేయించి దాఖలు చేస్తూ గెలుపొందారు. 2001లో ఇదే ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం హైదరాబాద్‌లోని జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్రసమితి పార్టీని స్థాపిస్తున్నట్లు ప్రకటించారు. 2004లో కేసీఆర్ సిద్దిపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, కరీంనగర్ నుంచి ఎంపీగా పోటీ చేయడానికి ముందు కూడా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ పత్రాలపై అక్కడే సంతకం చేశారు. రెండింటిలో భారీ మెజారిటీ సాధించగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. అలాగే 2009లో మహబూబ్‌నగర్ ఎంపీగా, 2014, 2018లలో గజ్వేల్ ఎమ్మెల్యేగా నామినేషన్ వేసే ముందు కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలోనే ప్రత్యేక పూజలు చేశారు.

# అందుకే పెళ్లి గురించి ఆలోచించలేదు, ముఖానికి సబ్బు కూడా వాడను

- మొదటి పేజి తరువాయి

అడిగారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.మీరు చాలా అందంగా ఉంటారు, మరి పెళ్లి గురించి ఎందుకు ఆలోచించడం లేదు? అని ఓ యువతి ప్రశ్నించింది. స్పందించిన రాహుల్ గాంధీ, తాను తన పనుల్లో, పార్టీ వ్యవహారాల్లో పూర్తిగా నిమగ్నమయ్యానని, అందుకే వివాహం వైపు వెళ్లలేదని సమాధానం ఇచ్చారు. తాను కాకరకాయ, బఠానీ, బచ్చలికూర తప్ప మిగతా అన్ని ఆహార పదార్థాలు తింటానని చెప్పారు. ఇష్టమైన ప్రదేశాలు ఏమిటి? అని అడగగా, తాను ఇప్పటి వరకు వెళ్లని ప్రాంతాలే తనకు ఇష్టమైనవన్నారు. తాను ఎప్పటికప్పుడు కొత్త ప్రదేశాలు చూడాలనుకుంటానని చెప్పారు. మీ చర్మ సంరక్షణ కోసం ఏం చేస్తారు? అని ఓ యువతి ప్రశ్నించారు. తాను సబ్బు, క్రీమ్‌లు పూయనని, కేవలం నీళ్లతోనే ముఖం కడుక్కుంటానని చెప్పారు.

మహిళలకు ఉద్యోగం కంటే డబ్బు గురించి తెలిసి ఉండాలన్నారు. ఉద్యోగం లేకపోయినా డబ్బును అర్థం చేసుకుంటే ఎంతో ఉపయోగకరమన్నారు. తనకు అనేక రంగాల్లో ప్రావీణ్యం ఉందని, ఉపాధ్యాయుడిగా పాఠాలు చెప్పగలను, వంట బాగా చేయగలనని, కాబట్టి రాజకీయ నాయకుడిని కాకుంటే ఏం చేసేవారు అంటే సమాధానం కష్టమే అన్నారు. ఖతమ్... టాటా... బైబై అంటూ గతంలో తాను చేసిన వ్యాఖ్యలు మీమ్స్ రూపంలో రావడంపై స్పందిస్తూ, ఈ ముచ్చట్లను త్వరగా ముగించాలని తన బృందం తనకు చెబుతోందన్నారు.

# అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది

- మొదటి పేజి తరువాయి

కొందరు అధికారులు అధికార పార్టీ కోసం పని చేస్తున్నారని ఆరోపించారు. తాము బీఆర్ఎస్ అనుకూల అధికారుల వివరాల సేకరణ కోసం కమిటీని నియమించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీపై తప్పుడు వార్తలు రాస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడ్ అమల్లోకి వచ్చాక ఓటర్లకు నిధులు విడుదల చేయకూడదన్నారు. చాలామంది అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

# కేసీఆర్ నా గురువు.. ఆయన ఎలా ఉన్నారో చూపించు కేటీఆర్

- మొదటి పేజి తరువాయి

నూరేళ్లు బతకాలని సంజయ్ చెప్పారు. ఆయన ఎలా ఉన్నారో తమకు చూపించాలన్నారు. ఆదిలాబాద్‌లో మంగళవారం నిర్వహించిన బీజేపీ జనగర్జన సభలో ఆయన పాల్గొన్నారు .నిజాం మెడలు వంచి తెలంగాణకు స్వాతంత్ర్యం అందించిన ఘనుడు సర్దార్ వల్లాభాయ్ పటేల్ అయితే... కేసీఆర్ మెడలు వంచి తెలంగాణ ప్రజల బతుకులు మార్చేందుకు అమిత్ షా వచ్చారని బండి సంజయ్ చెప్పారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కు ఓటు ఎందుకు వేయాలని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు గ్రూప్ 1 కు నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణలో వచ్చేది మోదీ రాజ్యమేనని .. ఎవరూ ఆపలేరని బండి సంజయ్ అన్నారు.

# ప్రతి సంవత్సరంలా ఉత్తీర్ణత శాతం తీసుకురావాలి



ప్రభుత్వ పాఠశాలలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉత్తీర్ణత శాతం తీసుకొచ్చేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని మునిపల్లి మండల విద్యా అధికారి సి.దశరథ్ అన్నారు. మునిపల్లి మండల విద్యాధికారిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు రావడంతో మండలంలోని గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మండల ఆఫీసర్ దశరథ్ నోడల్ ఆఫీసర్ గా నియమితులైన భాస్కర్ లను మునిపల్లి మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలు తీర్చిదిద్దాల్సిన అవసరం తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల చేతిలో ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల టీ.పి.టి.ఎఫ్ సభ్యులు లక్ష్మణ్, గోపాల్, కంరుద్దీన్, భాస్కర్, ప్రవీణ్ ,గోవర్ధన్, అమిరుద్దీన్ సంతోష్ నవీన్ ముజాఫరుద్దీన్, సంతోషమ్మ, రాణి, శ్రీరామ్, సత్యవాణి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఏ పార్టీలోకి వెళ్లడానికైనా రెడీ : నీలం మధు

**హైదరాబాద్ :** ఏ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఆ పార్టీ కండువా కప్పుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. 2023 అక్టోబర్ 16 న బీఆర్ఎస్ కు రాజీనామా చేయనున్నట్లుగా వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ లో ఈ సారి తప్పకుండా తన పేరుంటుందని, ఎమ్మెల్యేగా తాను గెలవడం ఖాయమన్నారు. కాంగ్రెస్, బిజేపి పార్టీ లు ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు టికెట్ ఇస్తే పార్టీ గుర్తుపై పోటీ చేస్తానని.. లేనిపక్షంలో స్వతంత్రంగా పోటీ చేస్తానని చెప్పారు. కార్యకర్తల అభిప్రాయాలు,అభీష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందన్నారు నీలం మధు. బీఆర్ఎస్ పార్టీ లో ఉద్యమంలో ఒక కార్యకర్తగా జెండా మోసి కష్టపడి పనిచేశానన్నారు. బీఆర్ఎస్ పార్టీపై ఇంకా నమ్మకం ఉందని, ప్రగతి భవన్ కు పిలిచి మంత్రి హరీష్ రావు,బండ ప్రకాశ్ లు మాట్లాడినా ఇప్పటివరకు ఏలాంటి పిలుపు లేదన్నారు. కేసీఆర్ ను స్ఫూర్తిగా తీసుకుని పనిచేశాం. కానీ వారు ముదిరాజ్ వర్గాన్ని పట్టించుకోలేదని చెప్పారు. గుడ్ మార్నింగ్ పటాన్ చెరు కార్యక్రమంతో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని నీలం మధు తెలిపారు.

# మంత్రి మల్లారెడ్డి పై మైనంపల్లి హనుమంత రావు తీవ్ర ఆరోపణలు..

డబ్బుతో వచ్చి ఎంపి అయ్యాడు,100 కోట్లు పెట్టి మంత్రి అయ్యాడు,అయన కాలేజీలు మొత్తం చెరువులోనే ఉన్నాయి మల్లా రెడ్డి ఓ పెద్ద అవినీతి పరుడు.

చామకూర మల్లా రెడ్డి ఓ బఫూన్ మంత్రి...ఇంగితజ్ఞానం లేకుండా గల్లి లీడర్ గా తిరుగుతున్నాడు.

అధికారం అడ్డుపెట్టుకుని నోట్ల కట్టలతో ఓట్లు కొనాలని చూస్తున్న మంత్రికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారు మల్కాజిగిరి ప్రజలు..

మంత్రి మల్లారెడ్డి కాదు కబ్జాల మల్లారెడ్డి...అభద్రతా భావం తో తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో పాటు పోలీసు అధికారులను మార్చిన భయస్తుడు మల్లారెడ్డి...

పోలీసుల అవినీతి చిట్టా బయట పెడతా... బారాసా కాలం చెల్లింది మల్కాజిగిరిలో లక్ష ఓట్ల మెజారిటీ తో కాంగ్రెస్ జెండా ఎగురవేసి తీరుతా..

మల్కాజిగిరి ప్రజలను తక్కువ అంచనా వేయొద్దు...పథకాలన్నీ కమిషన్ల కోసం మాత్రమే..

30 శాతం కమిషన్ల కోసమే పథకాలు తెచ్చారు... ఈ ఎన్నికల్లో బారాస పతనం ఖాయం..

గత ఐదు సంవత్సరాలుగా కోట్లాది రూపాయలతో మల్కాజిగిరి అభివృద్ధి చేసిన ఘనత నాదే...మైనంపల్లి..



**మల్కాజ్గిరి, అక్టోబర్ 10,(శుభ తెలంగాణ)**మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలో మంగళవారం మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి డబ్బుతో వచ్చి ఎంపి అయ్యాడని 100 కోట్లు పెట్టి మంత్రి పదవి కొనుక్కున్నాడని ,అయన కాలేజీలు మొత్తం చెరువులోనే ఉన్నాయి మల్లా రెడ్డి ఓ పెద్ద అవినీతి పరుడు అని.చామకూర మల్లా రెడ్డి ఓ బఫూన్ మంత్రి...ఇంగితజ్ఞానం లేకుండా గల్లి లీడర్ గా తిరుగుతున్నాడు అని.అధికారం అడ్డుపెట్టుకుని నోట్ల కట్టలతో ఓట్లు కొనాలని చూస్తున్న మంత్రికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారు మల్కాజిగిరి ప్రజలను కోరారు.అలాగే పోలీసుల అవినీతి చిట్టా బయట పెడతా అని.బారాసా కాలం చెల్లింది మల్కాజిగిరిలో లక్ష ఓట్ల మెజారిటీ తో కాంగ్రెస్ జెండా ఎగురవేసి తీరుతా అని బల్ల గుద్ది చెప్పారు.మల్కాజిగిరి ప్రజలను తక్కువ అంచనా వేయొద్దు వేయొద్దని గుర్తు చేశారు.పథకాలన్నీ కమిషన్ల కోసం మాత్రమే ప్రవేశపెట్టారని అన్నారు.30 శాతం కమిషన్ల కోసమే పథకాలు తెచ్చారు అని ఘటన వ్యాఖ్యలే చేసిన మైనంపల్లి.ఈ ఎన్నికల్లో బారాస పతనం ఖాయం ఖాయమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ పతనమే ధ్యేయంగా ఎన్నికల్లో ప్రచారం నిర్వహించబోతున్నా అని మైనంపల్లి హనుమంతరావు హెచ్చరించారు. అలాగే మంత్రి మల్లారెడ్డి పై తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తా అధికార పార్టీ రాష్ట్ర ప్రజలకు ఏ రకంగా పథకాలు అందించిందో చెప్పాలని నిలదీశారు డబల్ బెడ్ రూమ్ మొదలుకొని కల్యాణ లక్ష్మి, గృహలక్ష్మి, దళిత బంధు, వంటి పరకాల వల్ల కొందరికి మాత్రమే లాభం చేకూరిందని మిగతా ప్రజలను ఏమాత్రం పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని తను మల్కాజ్గిరి అసెంబ్లీ నుండి భారీ మెజారిటీతో గెలవబోతున్నాను అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు పెద్ద ఎత్తున పనిచేస్తానని అధికార పార్టీకి సవాల్ విసిరిన మైనంపల్లి హనుమంతరావు...

# తెలుగు తమ్ముళ్ళ కొవ్వొత్తుల నిరసన...



**కాప్రా సర్కిల్,అక్టోబర్10, (శుభ తెలంగాణ)**తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్?ను వ్యతిరేకిస్తూ మేడ్చల్ జిల్లా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ 2 జెమ్మిగడ్డ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద తెదేపా రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సతీష్ బాబు ఆధ్వర్యంలో మాట్లాడుతూ చంద్రబాబుకు ఒక్క తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లోనే కాదు యావత్ దేశంలోనూ అభిమానులు ఉన్నారన్నారు.గతంలో చాలా మంది ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు అరెస్టు అవ్వటం చూశాం.. కానీ, ఎప్పుడు ఎవరికి లేని స్పందన.చంద్రబాబు నాయుడుకు ప్రజలు నుంచి వస్తోందని అన్నారు.జగన్ కు వైసీపీ నేతలకు ఉలికిపాటు ఎందుకని ప్రశ్నించారు. కేటీఆర్,కేసీఆర్ లు చంద్రబాబు అరెస్ట్ పై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం పై మండిపడ్డారు. కేటీఆర్ ఆంధ్రలో చేస్కోండి అని మాట్లాడటం పై అసహనం వ్యక్తం చేశారు.తెలంగాణ సెటిలర్స్ అంతా బి ఆర్ ఎస్ పార్టీ ఓటమికొరకు పనిచేస్తుందని తెలంగాణ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపిస్తుందని అన్నారు.ఇప్పటికైనా చంద్రబాబు విడుదల కోసం కృషి చేయాలన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్? అరాచక పాలనపై విసిగిపోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, మల్కాజిగిరి పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాములు యాదవ్,టి ఎన్ ఎస్ ఎఫ్ శివానంద్,డివిజన్ అధ్యక్షులు సాంబ శివరావు, నాయకులు జనార్ధన్,వెంకటేశ్వర్ రావు,పోట్ల సతీష్, టింకు,పరందామయ్య,డి వి రావు,సత్యనారాయణ, పడాల ఆనంద్ చారి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు

● కండువాలు కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలన్ హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ జహంగీర్ బస్తీ లోని వివిధ పార్టీలకు చెందిన మూడు వదల మంది బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ అవినీతి పాలనపై నిరంతర పోరాటం చేస్తున్న.. రేవంత్ రెడ్డి నాయకత్వానికి మహమ్మద్ అజాం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. అవినీతి పాలన సాగిస్తోన్న బీఆర్ఎస్ పార్టీని గద్దె దించి.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చేందుకు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ రూ.ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేస్తుందంటూ తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు , మహిళా నాయకులు , యువ జన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల ఏర్పాటుకు కృషి చేసిన చిట్టేడ్డి జనార్దన్ రెడ్డి, సీఎన్ రెడ్డి లకు సన్మానం....



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామ సర్పంచ్ చిట్టెడి జయమ్మ జనార్దన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు చిట్టెడి నరసింహారెడ్డి నూతన మండలం కొరకు శాయా శక్తుల శ్రమించినవారు వారికి మత్స్యగిరి గుట్ట వాసులు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్య గిరి గుట్ట వార్డ్ మెంబర్ ఆవుల చంద్రకళ సత్యనారాయణ మండల బీఆర్ఎస్ విభాగ కార్మిక సంఘం అధ్యక్షులు ఓరుగంటి స్వామి మండల ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ చలపతి నరసింహ మచ్చగిరి గుట్ట మాజీ ధర్మకర్త సున్కి సమంత అజిత్ జైలాపురం నరసింహ ఈ రెడ్డి అర్జున్ కోళ్ల స్వాములు ఎర్రగుట్ట కుమారు శెట్టి సతీష్ పులిపాలుపుల శంకరయ్య కోళ్ల లక్ష్మణ్ ఖమ్మం నరేందర్ ఎండి రషీద్ రాములు లచ్చయ్య స్వామి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

● డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లక్ష్యాలపై కళారూప ప్రదర్శన

● తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా వారి సౌజన్యంతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే సంఘం, శరణం, గచ్చామి కార్యక్రమం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని కళాశ్రీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఆశయం లక్ష్యాలపై కళారూప ప్రదర్శన నిర్వహించడం గర్వించదగ్గ విషయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య, కౌన్సిలర్ కొరగొని లింగస్వామి,షాదిఖానా చైర్మన్ ఎండి ఖలీల్, చిలువేరు శ్రీశైలం, వీరమల్ల యాదయ్య ,చిలువేరు కృష్ణ, చింతల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముఖ గుర్తింపు సాంకేతికత



**శుభ తెలంగాణ :** మంగళవారం రోజున పెద్దవంగర మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ,యూ డైస్ మరియు ఎఫ్ ఆర్ యెస్ సంస్థ ముఖ గుర్తింపు సాంకేతికత మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయనైనది . ఈ సాంకేతికతతో పాఠశాల రక్షణ సమస్య నేడు అత్యంత సందర్భోచితమైనది. అందువల్ల ముఖ గుర్తింపు సాంకేతికతను పరిచయం చేయడం పాఠశాల భద్రతను కొత్త స్థాయికి తీసుకువస్తుంది.ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , సి ఆర్ పి లు , మరియూ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బుధారపు శ్రీనివాస్ గారు ,ఆర్రోజు విజయ్ కుమార్ గారు పాల్గొన్నారు.

## జనహిత వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ' ఆవిర్భావం...



● మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని అందుకున్న అధ్యక్షులు ఇంద్రపాల సత్యనారాయణ..

**మేడ్చల్ జిల్లా,అక్టోబర్ 10,(శుభ తెలంగాణ)**మేడ్చల్ జిల్లా లో నూతనంగా ఏర్పాటు చేసిన జనహిత వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ. సంస్థ ధ్రువీకరణ పత్రాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సోమవారం బోయిన్పల్లి లోని తన క్యాంప్ కార్యాలయంలో లాంచనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనహిత వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఇంద్రపాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గడ్డం కిషన్( పవన్ ), ప్రధాన కార్యదర్శి ఆర్ సి శ్రీకాంత్, అధికార ప్రతినిధి గుమ్మడి హరిప్రసాద్, కోశాధికారి దావత్ అరుణ్ కుమార్, కార్యదర్శులు ఎండి రహిమాన్, మచ్చ బాలకృష్ణ, మరాఠీ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష

● ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** తెలంగాణ ప్రజల ప్రయోజనాలకోసం నిరంతరం తపించే కెసిఆర్ పాలనే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఎలిమినేడులోని తన స్వగ్రహం నుండి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్యాయ కమిటీ సభ్యులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో మేళవించి కెసిఆర్ జనరంజక పాలన కొనసాగిస్తున్నాఅని అన్నారు. జరిగిన మంచి పనులను విస్తృతంగా ప్రజలకు విడమరిచి చెప్పాలని, గతంలో పరిస్థితులను ప్రజలకు గుర్తుచేయాలని క్యాడర్ కు సూచించారు. కరెంటుకు గోసపడ్డ పరిస్థితులనుండి నిరంతర వెలుగుల వైపు తెలంగాణను తీసుకువచ్చిన కెసిఆర్ దార్శనిక పాలనపై ప్రచారం నిర్వహించాలని చెప్పారు. గతంలో తమ పాలనలో తెలంగాణను భ్రష్టు పట్టించిన వారు నేడు అందమైన అబద్దపు హామీలతో ప్రజలను మోసం చేయుడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. చేసిన మంచిపనులను ధైర్యంగా చెప్పుకొని ప్రజలను చైతన్యవంతం చేసే భాద్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. ఢిల్లీ పెద్దల సైగలతో నడిచే కాంగ్రెస్, బిజెపి పార్టీలకంటే తెలంగాణ ప్రజల సైగలతో నడిచే కెసిఆర్ పాలన వందశాతం బెటర్ అని మంచిరెడ్డి యాభై రోజుల పాటు పార్టీకోసం, ఏదేండ్ల పాటు ప్రజలకోసం పనిచేయడమే బి.ఆర్.యస్ పార్టీ శ్రేణుల లక్ష్యమని అన్నారు.



## దెగుల్ వాడిలో వాహనాలు తనిఖీ



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని దెగుల్ వాడి సమీపంలోని కర్ణాటక సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద మంగళవారం పోలీసులు వాహనల తనిఖీలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్బంగా ఏఎస్ఐ నారాయణ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన క్షణమే వాహనాల తనిఖీని ముమ్మరం చేశాం అన్నారు.కర్ణాటక ప్రాంతం నుండి తెలంగాణ రాష్ట్రలోనికి వస్తున్న ప్రతి వాహనాన్నీ క్షణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే వదిలేస్తున్నం అన్నారు.నిత్యం వాహనాలు తనిఖీ చేస్తామని వెల్లడించారు. వాహనాల తనిఖీకి వాహనాదారులు సహకరించాలని, లేకుంటే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ నారాయణ తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసన్స్ మరియ, ఆర్సీలు వెంట పెట్టుకోవాలన్నారు. డబ్బుంటే దానికి సంబంధించిన ఆధారాలను చూపాలని ఏఎస్ఐ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, బిచ్చయ్య, పీసి గోపాల్, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్.....

**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధికి చెందిన సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, 128 చింతల్ డివిజన్ పరిధికి చెందిన సీనియర్ నాయకులు బసవరాజ్, 125 గాజులరామారం డివిజన్ పరిధికి చెందిన సీనియర్ నాయకులు సాయిబాబా జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని వారి నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సభను విజయవంతం చేయండి

- బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్.



**శుభ తెలంగాణ :**ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క సారలమ్మల దర్శనం అనంతరం జరిగే గిరిజన సభను విజయవంతం చేయాలని బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్ పత్రికా ప్రకటనలో తెలిపారు. రాంబాబు నాయక్ మాట్లాడుతూ సభకు కేంద్ర మంత్రి, బీజేపీ,రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి , గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ హాజరవుతారని, తెలంగాణ రాష్ట్రానికి ములుగులో 900 కోట్లతో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపటం తో పాటు కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని,గిరిజనుల పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ఎంతో ఆదరణ ఉన్నదని దీనిలో భాగంగా రాష్ట్రపతిగా ఒక గిరిజన మహిళను చేయడం నిదర్శనమని వారు అన్నారు. ఇలాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్న బీజేపీ పార్టీ కి రాబోవు కాలంలో గిరిజనుల యొక్క ఆశీర్వాదం ఉండాలని,ఈ సభను విజయవంతం చేయడానికి గిరిజనులలో ఉన్నటువంటి మేధావులు, కవులు,కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు శేకర్ రెడ్డి ,గిరిజన మోర్చా పట్టణ అధ్యక్షుడు నరేష్ ,రాజు,సురేష్ ,రమేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగావుంటా: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** నేషనల్ హైవే విస్తరణలో బాగంగా హయత్ నగర్లో రేడియో స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రక్కన వినాయక విగ్రహాలు చేసేవారు షెడ్డు వెసుకొని జీవనం సాగిస్తున్న వారి యొక్క కొన్ని షేడ్లు ఆర్ %డ% బి అధికారులు కొన్ని తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వెంటనే ఆర్ %డ% బి అధికారి ధర్మారెడ్డి తో ఫోన్లో మాట్లాడి ఇప్పటికే ప్రభుత్వంతో మాట్లాడడం జరిగింది అని తెలిపారు. కొన్ని రోజులు వారికి అవకాశం ఇవ్వాలని తరువాత మరొక చోటికి తరలించడం జరుగుతుంది అని వారికి వివరించారు. అంగీకరించడంతో బాధితులు సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్సూరబాద్ డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి గుడిసెవాసులు పాల్గొన్నారు.

## పంతంగి టోల్ గేట్ వద్ద లక్ష రూపాయలు పట్టివేత



### అప్రమత్తమైన పోలీసులు
### చెక్ పోస్టులు ఏర్పాటు
### విస్తృతంగా వాహనాల తనిఖీలు
### చౌటుప్పల్ సిఐ దేవేందర్

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో చౌటుప్పల్ పోలీసులు అలర్ట్ అయ్యారు. సోమవారం రాత్రి చౌటుప్పల్ మండల కేంద్రంలోని పంతంగి టోల్గేట్ వద్ద ఏసిపి మొగిలయ్య, ఉన్నతాధికారుల ఆదేశం మేరకు సీఐ దేవేందర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆటోలు, కార్లు ,మినీ వాహనాలు, గూడ్స్ వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తర్వాత పంపించారు .వాహనాల తనిఖీలో భాగంగా సోమవారం రాత్రి ఓ వాహనదారుడు నుంచి లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. వాహనదారుడుపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ దేవేందర్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని పాటించాలని, మద్యం, నగదు తరలింపు విషయంలో వాటికి సంబంధించి సరైన ఆధారాలు, అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో సీజ్ చేస్తామని సీఐ దేవేందర్ హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేస్తామని, ఎన్నికల కోడ్ నిబంధనలను అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ దేవేందర్ హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో

**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన కల్లెం స్వామి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అతనికి ఇద్దరు కూతుర్లు (కల్లెం ఐశ్వర్య %డ%సుచిత్ర) ఉండడంతో వారికి చేదోడు వాదోడుగా ఉండాలని తన వంతు సహాయం ఏజేఆర్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఏ జే ఆర్ టీం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ,సిపిఎం పార్టీల మద్దతుతోనే మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



- ప్రజాదారణ చూడలేకనే సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారాలు
- కాంగ్రెస్ పార్టీతోనే పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి
- మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నేనున్నాను
- కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు అధైర్యపడవద్దు
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**మునుగోడు నియోజకవర్గంలో సిపిఐ, సిపిఎం పార్టీల మద్దతు తోనే కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రాజీవ్ స్మారక భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చలమల్ల కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎవరు చేపట్టని విధంగా ప్రజలను చైతన్య పరచుటకు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజా చైతన్య యాత్ర ద్వారా విజయవంతంగా సాగుతున్న ఈ కార్యక్రమాన్ని చూసి ఓర్వలేక బీఆర్ఎస్, బిజెపి పార్టీలు కాంగ్రెస్ విజయాన్ని ముందే ఊహించి మునుగోడు టికెట్టు కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న సిపిఐ పార్టీకే వెళుతుందని దుష్ప్రచారాలను చేస్తుందని ఆరోపించారు. ఇది కేవలం తనపై అసత్య ప్రచార మాత్రమేనని ఖండించారు. దీనిలో భాగంగానే తన సొంత పార్టీలోని వారే ఒకరిద్దరూ ఇతర పార్టీ వాళ్ళతో చేతులు కలిపి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే టికెట్ సిపిఐ, సిపిఎంలకు వెళు తుందనే విషయాన్ని ఎవరు నమ్మవద్దని, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు అధైర్యపడవద్దని అన్నారు. కాంగ్రెస్ టికెట్ కచ్చితంగా తనకే వస్తుందని, మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా అత్యధిక మెజారిటీతో ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో సెప్టెంబర్ నుంచి అభివృద్ధి శిలాఫలకాలతో హడావుడి చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమాయక ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. ఇప్పటివరకు వేసిన శిలాఫలకాలకు ఇంతవరకు టెండర్లు పిలవలేదన్న విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలు సొంత పార్టీ నాయకులకే ఇచ్చారని నిజమైన అర్హులకు అందలేదని అన్నారు. చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో ఇటీవల పంచి పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైనా అర్హులకు అందలేదని అన్నారు. సొంత పార్టీ వాళ్లకే కేటాయించారన్నారు. బీసీ బందు, ఎస్సీ బందు వంటి పథకాలు బీఆర్ఎస్ నాయకులకు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర అనుమతి రాగానే కొనసాగుతుందని తెలిపారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మునుగోడు ఎమ్మెల్యే టికెట్ తమకే వస్తుందన్న అసత్య ప్రచారాన్ని ఖండించిన విషయాన్ని గుర్తు చేశారు. సిపిఐ, సిపిఎం స్థానిక నాయకులు తన శ్రమను గుర్తించి తనకే సహకరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ విజయం కోరుకుంటున్నారని తెలిపారు. మునుగోడు గడ్డపై అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, బత్తుల శ్రీహరి ,మారగోని శేఖర్ గౌడ్, ఊదరి నరసింహ, ఊదరి శ్రీనివాస్, బోయపల్లి అరుణ్ కుమార్, జక్కా యాదిరెడ్డి ,పన్నుల రాజిరెడ్డి ,కళ్లెం దయాకర్, ఎంపి ఖయ్యూం, పెదగోని రమేష్ గౌడ్ ,గూడూరు వెంకటరెడ్డి ,పాలకొల్లు యాదయ్య, ఎర్ర విక్రమ్ గౌడ్ ,కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 'హస్తం' అధిష్టానం దండెం వైపే ముగ్గు

- ఇబ్రహీంపట్నం టికెట్ దండెం రాంరెడ్డి కే దాదాపు ఖరారు
- కాంగ్రెస్ గెలుపునకు పక్కా వ్యూహం
- ఇప్పటికే నియోజకవర్గంలో ప్రచారం షురూ చేసిన 'దండెం'



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం శాసనసభ టికెట్ హస్తం అధిష్టానం దండెం రాంరెడ్డి వైపే మొగ్గు చూపుతున్నారని సమాచారం. నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దండెం రాంరెడ్డికి టికెట్ దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది.టికెట్ పై అధిష్టానం రాంరెడ్డికి క్లారిటీ ఇవ్వడంతో పార్టీ శ్రేణులను ఒక్కటి చేసే ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.గ్రూపు రాజకీయాలకు స్వస్తిపలికి పార్టీ విజయం కోసం కృషి చేయాలని మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. టికెట్ ఆశించే నేతలందరూ ఎవరికి టికెట్ వచ్చిన అందరం కలిసి ఉండి కాంగ్రెస్ ను గెలిపించుకోవడం కలిసి ఉండడంతో కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు హస్తం పార్టీలో చేరేందుకు ఉత్సహం చూపుతున్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై పోటీ చేస్తున్న రాంరెడ్డి భారీ మెజార్టీని సొంతం చేసుకుని ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.దళిత బంధు, బీసీ బంధు, డబుల్ బెడ్రూం ఇండ్లు, గృహలక్ష్మీ వంటి సంక్షేమ పథకాలు కొందరికే అందడంతో ప్రజల్లో బి.ఆర్.ఎస్ పార్టీకి తీవ్ర వ్యతిరేకత వస్తుంది. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలతో ఆకర్షించడం కారు పార్టీ నేతలకు కునుకులేకుండా చేస్తుంది.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే గెలిచి సత్తా చాటి సోనియా,రాహుల్ గాంధీ కి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే సీటును కానుకగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ కార్యక్రమాలను నిర్వహించిన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నానని తెలిపారు.

## ఘనంగా చిన్నారి క్రిత్య (విహా) జన్మదిన వేడుకలు



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో రజక సంఘం సభ్యులైన వడ్డేమాన్ నరేష్– స్వాతి దంపతుల కుమార్తె విహా యొక్క జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా బిఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో రమేష్ రజక సంఘం సభ్యులు అంతా పాల్గొని చిన్నారి విహకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని రజక సంఘం సభ్యులంతా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి శ్రీనివాస్, వడ్డేమాన్ శ్రీనివాస్, వెలిమినేటి సురేష్, జక్కు దామోదర్ రెడ్డి, వడ్డేమాన్ రవి, వడ్డేమాన్ సురేష్, వడ్డేమాన్ మహేందర్, వడ్డేమాన్ దేవేందర్, వడ్డమాను మధు, వడ్డేమాన్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీకి సహకరించాలి

- ఎస్ఐ గండ్రతి సతీష్
- పోలీసుల ముమ్మర తనిఖీలు



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**వాహనాల తనిఖీకి వాహనాదారులు సహకరించాలని, లేకుంటే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని నర్సింహులపేట ఎస్ఐ గండ్రతి సతీష్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఖమ్మం – వరంగల్ జాతీయ రహదారిపై వంతడుపుల స్టేజి వద్ద ప్రతి వాహనాన్ని విస్తృత తనిఖీలు చేపట్టారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. క్రమంలో పోలీసులు ప్రతి వాహనాన్నీ క్షణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే వదిలేశారు. డ్రైవింగ్ పత్రాలు, ఆర్సీలు వెంట పెట్టుకోవాలన్నారు. డబ్బుంటే దానికి సంబంధించిన ఆధారాలను చూపాలని ఎస్సై సతీష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రమేష్, తదితరులు ఉన్నారు.

## బాబు గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కె.పివివేకానంద్....



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధికి చెందిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, అంజయ్య నగర్ మల్లికార్జున స్వామి టెంపుల్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు గౌడ్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని వారి నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
11 అక్టోబర్ 2023
www.subhatelangana.in



# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని హితవులి ప్రతి జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు – 2023 కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.

రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు, నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్



ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.

నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలుపూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు.

రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే చేయాలని అన్నారు. జిల్లాలో దివ్యాంగ ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు , ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు,లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాత పూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, ఓటింగ్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా చే జారీ చేయనైనది.

# బేడ బుడగ జంగాలకు ప్రత్యేక దళిత బంధు ప్రకటించాలి

● ఆల్ ఇండియా బేడ బుడగ జంగం వెల్ఫేర్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బేడ బుడగ జంగాలకు ప్రత్యేక దళిత బంధు ప్రకటించాలని ఆల్ ఇండియా బేడ బుడగ జంగం వెల్ఫేర్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు కోరారు. మండలంలోని వెలికట్ట శివారులో సోమవారం జరిగిన బిఆర్ఎస్ బహిరంగ సభ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఐటి శాఖ మంత్రి కేటీఆర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ ఎస్సీ 59 కులాల్లో 3వ వంతు ఉన్న బేడ బుడగ జంగాల కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని,బేడ బుడగ జంగాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీలో మూడవ వంతు జనాభా కలిగి ఉన్న తమకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని, రాజకీయపరంగా వెనుకబడి ఉన్న జంగాలకు నామినేట్ పదవులు ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకే బేడ బుడగ జంగాలు మద్దతు ఉండి పాలకుర్తి నియోజకవర్గం లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తయ్య, నరసింహులు, విఠల్, రాములు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# 4 లక్షల 45 వేల రూపాయలు పట్టివేత.

సిఐ ఫనిధర్, ఎస్సై రాణా ప్రతాప్.




**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**గూడూరు మండలం భూపతిపేట చెక్పోస్ట్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక డీసీఎం వ్యాన్ లో 4 లక్షల 45 వేల రూపాయలు గుర్తించడం జరిగిందని సీఐ ఫనిధర్ ,ఎస్సై రానా ప్రతాప్ తెలిపారు. ఎలక్షన్ కోడ్ లో భాగంగా డ్రైవర్ రాజ్ కుమార్ పత్తి వ్యాపారం చేసి ఉన్నపత్తిని అమ్మకాలు జరిపి డబ్బులతో గూడూరు మండల కేంద్రానికి చేరుకునే మార్గమధ్యంలో పోలీసులు తనిఖీ చేస్తుండగా సరైన ఆధారాలు లేని కారణంగా నాలుగు 4లక్షల 45 వేల రూపాయలు సీజ్ చేయడం జరిగిందని గూడూరు పోలీసులు తెలిపారు. ఇప్పటికైనా పోలీస్ వారి విజ్ఞప్తి ప్రజలందరికీ గుర్తుండేలా కేవలం ఎవరైనా డబ్బు తీసుకొని వెళ్తే కేవలం 50 వేల రూపాయలు మాత్రమే ఉండాలని ఎక్కువగా ఉంటే సీజ్ చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. కానిస్టేబుల్ ఐలయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# డోర్నకల్ నియోజకవర్గ బరిలో బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గుగులోతు రమేష్ నాయక్ దంపతుల్లో ఒకరికి అవకాశం

బిఎస్పీ జిల్లా కార్యదర్శి,డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**మరిపెడ:– డోర్నకల్ నియోజకవర్గ బరిలో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మరిపెడ మండలం ఉమ్మడి ఆనేపురం వెంకట తండా గ్రామపంచాయతీకి చెందిన గుగులోత్ రమేష్ నాయక్ లేదా వారి సతీమణి గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ బరిలో ఉండే అవకాశం ఉందని బిఎస్పి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఐనాల పరుశు రాములు తెలిపారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుగులోత్ రమేష్ నాయక్ హైదరాబాద్ బీహెచ్ఈఎల్ డిప్యూటీ మేనేజర్ గా ఉన్నత ఉద్యోగం చేస్తూ లంబాడిల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్తగా పనిచేస్తూ లంబాడీల ఐక్యత కోసం రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం,గిరిజన సాధికారత కోసం నిత్యం శ్రమిస్తూ రాష్ట్రస్థాయిలో అనేక ఉద్యమాలు చేస్తూ గుర్తింపు కలిగిన వ్యక్తిగా ఉన్నారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్) బెంగుళూరు లో ఎంటెక్ చదివి భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిట్ డిప్యూటీ మేనేజర్ గా ఉన్నత ఉద్యోగంలో కొనసాగుతు బహుజనులకు రాజ్యాధికారం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనారిటీల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ ఎంటెక్ చదివి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తూ ప్రస్తుతం బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా మహిళ కన్వీనర్ గా కొనసాగుతు స్థానికంగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ బూత్ కమిటీలతో పాటు గ్రామ, మండల స్థాయిలో పార్టీ నిర్మాణం కోసం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కలుపుకొని పనిచేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనారిటీలలో పార్టీ ని విస్తరణ చేస్తూన్నారు.బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.ఉన్నత విద్యావంతులైన ఈ దంపతులు డోర్నకల్ నియోజకవర్గం లోని మరిపెడ మండలం వెంకట్ తండా గ్రామపంచాయతీ కి చెందిన స్థానికులు వీరికి బిఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశీస్సులు, మరియు జిల్లా, అసెంబ్లీ, మండలాల నాయకులు, కార్యకర్తల మద్దతు బలంగా ఉన్నందున బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి గా ఇరువురిలో ఎవరో, ఒకరు బరిలో ఉండే అవకాశం ఉన్నదని తెలిపారు.

# తొర్రూర్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ నరుకుటి గజానంద్ బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్




బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తొర్రూరు

**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**ఈరోజు మంత్రివర్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల ప్రకారము తొర్రూరు మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ నరుకుటి గజానంద్ ను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ చేసినట్లు బిఆర్ఎస్ పట్టణ కమిటీ ప్రకటించినది.బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిసి మంత్రి గారి ఆదేశాలతో పార్టీ నుండి సస్పెన్షన్ చేసినాము ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య గారు, జడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి గారు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు గారు, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ గారు ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎండి జలీల్ గారు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్ల జంపన్న ఎనిమిదో వార్డు నాయకులు అల్లం అర్జున్ రాజు ,బిఆర్ఎస్ పార్టీ 8వార్డు ప్రధాన కార్యదర్శి రెబెల్లి కృష్ణమూర్తి పస్తం శ్యాంసుందర్, పట్టణ టిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి తూర్పాటి మెండిస్, తూర్పాటి సుభాష్ ,ఎండి మాలిక్ ,సంతోష్ ,విజయ్ ,పేర్ల సాయి తదితరులు పాల్గొన్నారు

# విజిలెన్స్ అండ్ మానిటరింగ్ బృందం ఏర్పాటు

**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ** :మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని చాంబర్ నందు జిల్లాలో ఏర్పాటైన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ తో జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ జి.చంద్రమోహన్ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా స్థాయి సీజ్ డిస్పోజల్ కమిటీని నియమించడం జరిగిందని సరిహద్దుల్లో నిఘాను పటిష్టం చేయాలని నేషనల్ హైవే లో చెక్ పోస్టులలో పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా స్థాయి నిర్బంధ నిర్మూలన కమిటీ లో యు.మహేందర్, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్. మహబూబాబాద్ 8897252099, కిరణ్ కుమార్, జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి, మహబూబాబాద్



9347363340,సత్యనారాయణ మూర్తి. లీడ్ బ్యాంక్ మేనేజర్, మహబూబాబాద్. 9849659993,గోపీనాథ్, సీనియర్ ఇన్స్పెక్టర్ గా జిల్లా స్థాయి నగదు జప్తు నిర్మూలన కమిటీ రోజువారీ అమలులో ఉన్న నిబంధనల ప్రకారం వివిధ బృందాలు సమర్పించిన నివేదికలను నివేదికలను తెలియజేయాలని అన్నారు.

# డాక్టర్ శ్రీకాంత్ సేవలు మరువలేనివి నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



డాక్టర్ శ్రీకాంత్ ను సన్మానం చేస్తున్న డివిజన్ కమిటీ సభ్యులు

**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**తొర్రూర్ స్థానిక మున్సిపల్ కేంద్రంలో కంటే పాలెం రోడ్డుకు గత 16 సంవత్సరాల నుండి సుదీర్ఘకాలంగా ఎంతోమంది పేదలకు ఉచిత ఒప్పితో పాటు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీకాంత్ను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ కమిటీ సభ్యులు ఈరోజు ఆయన ను ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, వారు చేస్తున్న మంచి కార్యక్రమానికి కచ్చితంగా మా ఆర్గనైజేషన్ సపోర్ట్ ఉంటుందని ఈ సందర్భంగా డివిజన్ కమిటీ సభ్యులు హామీ ఇవ్వడం జరిగింది, విద్య వైద్య ఆరోగ్యం న్యాయ సేవ మార్పు కోసం ఎవరు చేసినా మేము ముందుంటామని అన్నారు,ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్,డిస్టిక్ సోషల్ సర్వీస్ గారే వీరస్వామి, మహబూబాబాద్ జిల్లా ఉమెన్స్ జాయింట్ సెక్రెటరీ గాదెకృష్ణ, డివిజన్ కమిటీ నెంబర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు,

# డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం.

● బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు తెలిపారు.




**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**డబుల్ ఇంజన్ సర్కారు తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యం అని బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు తెలిపారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో బీజేపీ క్రియాశీల పాత్ర పోషించి తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసింది అని,కానీ కేసిఆర్ కుటుంబం మాత్రమే తెలంగాణ తెచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ ప్రపంచంలో అగ్ర దేశాల సరసన చేర్చారని తెలిపారు.భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు అని, డిల్లీ వేదిక గా జి20దేశాల సదస్సు కు మోడీ గారు నాయకత్వం వహించి ఆ దిశగా ముందుకు సాగుతున్నారు అని తెలిపారు.కేంద్రంలో రాష్ట్రంలో ఒకే పార్టీ సర్కారు ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కారు ఉండడం వల్ల ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి వేగంగా సాగుతుంది అని, తెలంగాణ లో కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ ని ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే డబుల్ ఇంజన్ సర్కారు ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి ని పరుగులెత్తిస్తామని తెలిపారు.ఓటమి ఎరుగని ధీరుడని గొప్పలు చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్ రావు సంతలో పశువులను కొన్నట్లు పక్క పార్టీ వాళ్ళను కొనుక్కోవడం సిగ్గుచేటు అని, నైతిక విలువలు లేకుండా కేవలం అధికారమే పరమావధిగా రాజకీయాలు చేస్తూ విచ్చలవిడిగా డబ్బు,మద్యం, ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు గెలవడం కోసమే దుష్ట రాజకీయాలు చేస్తున్నారు అని ఆరోపించారు.ఎన్ని కుట్రలు పన్నినా,గారడి విద్య లు ఎన్ని ఆడినా,ఎంత మంది పక్క పార్టీల వాళ్ళను కొనుక్కున్నా, కోవర్ట్ లను ఎంత మంది ని పెట్టుకున్నా ఈసారి ఎర్రబెల్లి పాలకుర్తి ప్రజల చేతిలో ఓటమి తప్పదు అని తెలిపారు.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జి అలిసేరి రవిబాబు, ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, అర్బన్ ఉపాధ్యక్షుడు నడిగడ్డ ఉపేందర్, అర్బన్ కార్యదర్శి జలగం రవి, తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
11 అక్టోబర్ 2023
www.subhatelangana.in


# చంద్రబాబు కోసం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు..



**గిద్దలూరు శుభ తెలంగాణ :**టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎటువంటి నేరారోపణలు లేకుండా బయటకు రావాలని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణం, ఎ.బి.ఎం పాలెంలోని తెలుగు బాప్టిస్టు చర్చిలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. జగన్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అక్రమ అరెస్ట్ అయిన బాబు బయటకు వచ్చి ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాలని, ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ నాయకులు పందీటి రజిని బాబు, గుర్రం దానియేలు, గోనా చెన్నకేశవులు, పానుగంటి ఇజ్రాయేలు, మద్దూరి బాలయ్య, సంగీతరావు, సిరివెళ్ళ రామయ్య, వినుకొండ చిన్న, కొమ్మునూరి ఓబయ్య, నాగరాజు, మరియు గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, కుసుమాల మహానంది యాదవ్, బిల్లా రమేష్ యాదవ్, ఉలాపు బాల చెన్నయ్య, చిలకల రమణ, సాగనబోయిన రమేష్, ఎం.వి. సాయి తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ ద్వారా అనేక సేవలు లభిస్తున్నాయి

- ధనిశెట్టి రామునాయుడు
- తపాలా దినోత్సవం సందర్భంగా పోస్ట్ మెన్ కు సత్కారం



**ఒంగోలు శుభ తెలంగాణ** :జాతీయ తపాలా దినోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ పోస్ట్మాన్ కట్ట సిద్దయ్యను స్థానిక నివాసితులు ధనిశెట్టి రాము నాయుడు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ భారతదేశంలో దాదాపుగా 170 సంవత్సరాల క్రితం ప్రారంభమైన పోస్టల్ సేవలు ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా పనిచేస్తుందని తెలిపారు. గతంలో తోక లేని పిట్ట 100 ఆమడల దూరం ఎగురుతుంది అనే సామెతను నిజం చేస్తూ ప్రజల మధ్య అనుబంధాన్ని పెంచే విధంగా ఉత్తరాల బట్వాడా తపాలా శాఖ ద్వారా జరిగేదని, సాంకేతిక అభివృద్ధి చెందిన తర్వాత ఉత్తరాలు రాసుకునే అలవాటు తగ్గిపోయిందని, అయినను ఇప్పటికీ పోస్టల్ శాఖ ద్వారా అనేకమైన సేవలు అందుతున్నాయని అన్నారు. ఈ సంవత్సరం తపాల దినోత్సవం " నమ్మకం కోసం మనమందరం " అనే థీంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో ఉత్తరాలు బట్వాడా చేసే పోస్ట్మాన్ రాక కోసం విద్యార్థులు, ప్రేమికులు, తల్లిదండ్రులు ఇలా ప్రతి ఒక్కరూ ఎదురు చూసేవారని, తమ వారి వద్ద నుండి సమాచారం తీసుకువచ్చే పోస్టుమాన్ వారికి భగవంతునిగా అనిపించేవాడని తెలిపారు. జాతీయ పోస్టల్ దినోత్సవాన్ని 150 సంవత్సరాలు అయిన సందర్భంగా 20 సంవత్సరాల క్రితం అక్టోబర్ 10వ తేదీన జాతీయ తపాలా దినోత్సవాన్ని జరపడం ప్రారంభించారని, ఆ సందర్భాన్ని పురస్కరించుకొని మా 27వ డివిజన్లో తపాలా సేవలు అందిస్తున్న పోస్టుమెన్ కట్ట సిద్దయ్య ను సత్కరించడం జరిగిందని తెలిపారు.

పోస్టుమెన్స్ కట్ట సిద్దయ్య మాట్లాడుతూ జాతీయ పోస్టల్ దినోత్సవం సందర్భంగా తనను సత్కరించడం పోస్టల్ శాఖపై ప్రజలకు ఉన్న గౌరవాన్ని తెలుపుతుందని ఈ తపాలా శాఖ ద్వారా అనేక ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని వివరించారు.

కార్యక్రమంలో రాధా రమణ గుప్తా జంధ్యం, శెనెగేపల్లి నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానసిక దినోత్సవం




**బాపట్ల ఇంఛార్జి శుభ తెలంగాణ :** బాపట్ల స్థానిక ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో ప్రపంచ మానసిక దినోత్సవం పరిష్కరించుకొని మంగళవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. డాక్టర్ పి. సందీప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానసికంగా, శారీరికంగా, దృఢంగా ఉండాలని పేషెంట్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. లీలా కృష్ణ, వై. భాస్కర్ గౌడ్, బండి రామ్మూర్తి, డి. కిరణ్ కుమార్, ఏరియా హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశం50 రోజుల ప్రణాళిక సిద్ధం

**ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో కార్యకర్తలకు**



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** 50 రోజుల దిశా, దశ నిర్దేశించిన మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ ఈరోజు మసీదు బండ కొండాపూర్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ సమక్షంలో ,రవి కుమార్ యాదవ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు, కార్పొరేటర్ ,మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెంట్ కార్పొరేటర్స్ , మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు హాజరై మాట్లాడుతూ బిజెపి పార్టీ తరఫునుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ గారికి టికెట్ వచ్చినట్లయితే అహర్నిశలు కష్టపడి గెలిపించుకుంటామని తెలియజేశారు.

ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ఉండే కార్యకర్తలను గుర్తించాలి , వారి పేర్లు ఫోన్ నెంబర్ ,ఓటర్ ఐడి , తీసుకోవాలి మరియు డివిజన్ల వారిగా పార్టీ కార్యాలయాలను ప్రారంభించి, అక్కడి నుంచి పార్టీ కార్యకలాపాలను కొనసాగించాలని సూచించారు. అంతేకాకుండా ,ప్రతి రోజూ బూత్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి పార్టీ తరఫున ప్రచారం చేయాలని,సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ యాక్టివ్ గా పనిచేయాలని, డివిజన్ల వారీగా వాట్సప్ గ్రూప్స్ తయారుచేసి మనం చేసిన ప్రతి కార్యక్రమాన్ని తమ తమ గ్రూప్లో పోస్ట్ చేసి ఎక్కువ మందికి తెలిసే విధంగా ప్రచారాన్ని కొనసాగించాలని కార్యకర్తలకు దిశా ,దశ నిర్దేశించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ అవినీతిని , అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చి స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ కార్పొరేటర్ల అక్రమాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

భారతీయ జనతా పార్టీ అధిష్టానం పై పూర్తి నమ్మకం మనకు ఉన్నది మొదటి లిస్టులో మన పేరు ఖరారు అవుతుందని కార్యకర్తలకు తీపి కబురు చెబుతూ పార్టీ కోసం ,మా కోసం 50 రోజుల సమయం మీరు కేటాయిస్తే 5 ఐదు సంవత్సరాలు మీకు నేను అండదండగా ఉంటానని రవి కుమార్ యాదవ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు అంతేకాకుండా ఎవరైతే తమ తమ బూతుల్లో ఎక్కువ ఓట్లు సంపాదించినట్లయితే వారికి మొదటి బహుమతిగా 5 లక్షల నగతి బహుమతులు, రెండో బహుమతిగా మూడు లక్షల రూపాయలను అందజేస్తామని కార్యకర్తలకు హామీ ఇస్తూ వారిని ఉత్సాహపరిచారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్స్, మాజీ కార్పొరేటర్స్ కాంటెస్టెడ్ కార్పొరేటర్స్ ,మహిళా మోర్చా, యువ మోర్చా ,దళిత మోర్చా ,ఓబిసి మోర్చా, ఎస్టి మోర్చా మొదలగు వారు పాల్గొన్నారు.

# పటాన్ చెరువు నియోజకవర్గం ఎం సి పి ఐ (యు) అభ్యర్థిగా కార్మిక నేత కామ్రేడ్ కర్ర దానయ్య




**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్రం నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పటాన్ చెరువు నియోజకవర్గం నుండి దళిత బిడ్డ, కార్మిక నేత కామ్రేడ్ కర్ర దానయ్య ని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బి ఎల్ ఎఫ్ బలపరిచినఎం సి పి ఐ (యు) అభ్యర్థిగా బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్య ప్రకాష్ ఎం సి పి ఐ యు జాతీయ ప్రధానంకార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ లు ప్రకటించారు.

ఈ సందర్భంగా నల్లా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. బహుజనులకి రాజ్యాధికారం లక్ష్యంగా రాబోయే ఎన్నికలలో తెలంగాణలో 119 సీట్లకు బిఎల్ఎఫ్ పోటీ చేస్తున్నదని వెల్లడించారు. అందులో భాగంగానే ఈరోజు వివిధ సామాజిక వర్గాల ప్రాతినిధ్యంతో కూడిన అభ్యర్థులను తొలి జాబితాగా తెలంగాణ ప్రజానీకం ముందు ఉంచామని మన నీళు ,,నిధులు ,ఉద్యోగాలు లక్ష్యంగా మన తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన వెనుకబడిన సామాజిక వర్గాలకు రాజకీయ, ఆర్థిక,సామాజిక న్యాయం జరగలేదని గత ప్రభుత్వాల లాగానే ప్రస్తుత బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు కుల మాత అసమానతలతో ప్రజలను కట్టడి చేసి తెలంగాణలో దోపిడీ అవినీతికి పాల్పడ్డాయని బి ఆర్ ఎస్ బిజెపి లకు కాంగ్రెస్ కూడా తోడైందని ఆరోపించారు. ఇప్పటివరకు ఏ పార్టీలు నూటికి 93 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజకీయ ఆర్థిక సామాజిక సమానత్వం చూపించలేదని కేవలం ఆర్థిక దోపిడీకి అగ్రవర్ణాలు ఎగబడి రాజకీయంగా ఆర్థికంగా రాష్ట్రాన్ని ఏలుతున్నారని బహుజన ప్రజానీకం మాత్రం అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని ఆరోపించారు. వీటికి వ్యతిరేకంగా రాబోయే ఎన్నికలలో నూటికి తొంబై మూడు శాతం ఉన్న బహుజనులు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ప్రజలకు పిలుపునిస్తుందని అన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం సి పి ఐ (యు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ బిజెపి ఫాసిస్టు, నియంతృత్వ విధానాలను అవలంబిస్తూనే తన ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో మనువాద భావజాలాన్ని ప్రజలచె చెప్పించి పరిపాలిస్తుందని,తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి అనుకూల విధానాన్ని బలపరుస్తుందని గతంలో కాంగ్రెస్ తీసుకొచ్చిన ఆర్థిక విధానాలను ప్రస్తుతం బిజెపి, బీఆర్ఎస్ లు అమలు చేస్తున్నాయని తెలియజేశారు దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా నేడు బహుజన ప్రజానీకం బిఎల్ఎఫ్ అభ్యర్థులను గెలిపించుకొని చట్టసభలకు పంపించి రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పటాన్ చెరువు నియోజకవర్గం అభ్యర్థి కర్ర దానయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ.. ఎన్నో ఆశలు ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ ప్రజల ఆశలన్నీటిని హరి అసలు చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు జరపలేదన్నారు. వ్యవసాయ సంక్షోభం పెరిగి రైతాంగం చాలా ఇబ్బందులు పడుతున్నారని మూతపడిన పరిశ్రమలు తెరిపిస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం అవి తెరిపించకపోగా ఉన్న పరిశ్రమలు మూతపడ్డాయని ఆరోపించారు. దళితులకు గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం భూమి పంచ లేదన్నారు. రైతుల దగ్గర నుండి భూములను బలవంతంగా ప్రభుత్వం లాక్కుంటుందన్నారు. కేజీ టు పీజీ విద్య డబల్ బెడ్ రూములు ఇంటికో ఉద్యోగం కలగానే మిగిలింది. అన్నారు. కాంటాక్ట్ వర్కర్ల క్రమబద్ధీకరణ కూడా అమలుకు నోచుకోలేదన్నారు. అపారమైన అవకాశాలున్న అభివృద్ధి ఫలాలు ప్రజలకు దక్కకపోవడానికి కేంద్ర రాష్ట్రాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలే కారణం అన్నారు. తత్ఫలితంగా పటాన్చెరువు నియోజకవర్గంలో ఐడిఏ బొల్లారం పటాన్చెరువు పాశ్య మైలారం గడ్డి పోతారం తదితర పరి పారిశ్రామిక వాడలు ఉన్న నిరుద్యోగం ఈ ప్రాంతంలో నిరుద్యోగం పెరిగిపోతుంది ఆయా పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత మహిళల కు రక్షణ లేకుండా పోయిందన్నారు ఆ సంఘటిత కార్మికుల కాంట్రాక్టర్ వర్కర్స్ ఉద్యోగం ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియక వారి జీవితాలు ఆగమ్య గోచరంగ తయారయిందన్నారు ఈ ప్రాంతంలోని పరిశ్రమలన్నీ కూడా ఇతర ప్రాంతాలకు తరలిపోతుంటే ఉన్నవి మూతపడుతుంటే మరియు బ్రతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాల నుండి ముఖ్యంగా బీహార్ ఉత్తర ప్రదేశ్ పశ్చిమబెంగాల్ ఒరిస్సా రాష్ట్రాల నుండి పొట్టకూటి కోసం వచ్చి స్థిరపడిన కార్మిక సోదరులు అష్ట కష్టాలు పడుతుంటే ఇక్కడి పాలకుల వారి బాధలు పట్టడం లేదన్నారు. ప్రస్తుతం నేను ఐడిఏ బొల్లారం లోని హైదరాబాద్ కాస్టింగ్ పరిశ్రమలో పనిచేస్తూ అక్కడి కార్మికులకు బొల్లారం పారిశ్రామిక వాడలో ఏ పరిశ్రమలో చేయని విధంగా మా పరిశ్రమలోని కార్మికులకు ఈ సంవత్సరం తొమ్మిది వేల వేతన ఒప్పందం చేయించడం జరిగిందన్నారు. పటాన్చెరువు నియోజకవర్గం లోని అన్ని పారిశ్రామిక వాడలలో పనిచేసే సంఘటిత అసంఘటిత మహిళ కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాల అమలు ,మహిళా కార్మికుల రక్షణ, ఉద్యోగ భద్రత మూత పడిన పరిశ్రమలను తెరిపించే విధంగా కృషి చేస్తానన్నారు.

ఈకార్యక్రమంలోఎంసిపిఐ(యు)రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి,బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్లు దండి వెంకట్, వనం సుధాకర్,కే పర్వతాలు, వల్లెపు ఉపేందర్ రెడ్డి ఎ ఐ సి టి యు ఉ రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మైదం శెట్టి రమేష్ తాంద్ర కళావతి అంగడి పుష్ప పల్లె మురళి ఇస్లావత్ దశరథ్ నాయక్ ఎల్ రాజు వై.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ టీ అనిల్ కుమార్
ఎఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు.

# డైస్ ప్లస్ వర్క్ షాపులు సందర్శించిన ఏసీజీ.



ఎ సి జి మందుల.శ్రీరాములు.

**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ** :మంగళవారం ఏసీజీ మందుల. శ్రీరాములు డైస్ ప్లస్ వర్క్ షాప్ ను సందర్శించడం జరిగింది. విద్యార్థుల వివరాలను ఇన్ టైంలో నమోదు చేసుకోవాలని పాఠశాల హెచ్ఎం లకు ఆయన సూచనలు ఇవ్వడం జరిగింది. పిల్లల విద్య పట్ల పారదర్శకత్వం చుపాలని మందుల శ్రీరాములు తెలిపారు. పాఠశాలలో డ్రాప్ అవుట్ తగ్గించవచ్చు అన్నారు. ఎఫ్ఏ,ఎస్ఏ ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. పాఠశాలలో ప్రతి కార్యక్రమాలపై ప్రతిరోజు ఎప్పటికప్పుడు సమాచారం ఆన్లైన్లో నమోదు చేయాలని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారికి సరైన విధంగా చదువు పట్ల ఏకాగ్రత ఇపకశక్తి నిర్ణయ విధంగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సన్నిహితంగా ఉండి ఉత్తమమైన రీతిలో ఉత్తీర్ణత దిశలో పైనా ఇచ్చే విధంగా ఉపాధ్యాయులు సహాయపడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చీర భిక్షపతి,సిఆర్పిలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com